TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 42 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.05.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# ఎస్‌ఎల్‌బీసీ పనుల్ని పునరుద్ధరించండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ పనుల్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. గత అనుభవాలు, దుర్ఘటనల్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు పూర్తిస్థాయి రక్షణ చర్యలు ఇస్తూ, పనుల్ని కొనసాగించాలని చెప్పారు. అనుభవమున్న ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఈ టన్నెల్ పనులు పూర్తయితే ఫ్లోరోసిస్ పీడిత నల్లగొండ జిల్లాకే కాకుండా తెలంగాణకే అత్యంత కీలక నీటి సరఫరా మార్గంగా మారుతుందని చెప్పారు. ప్రణాళిక ప్రకారం ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. గురువారం సీఎం నివాసంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సలహాదారులు అదిత్యాదాస్‌నాద్, ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్, లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్‌సింగ్, స్పెషల్ సెక్రటరీ, ఇండియన్ ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహరా, ఈఏన్సీలు అంజత్ హుస్సేన్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్ ప్రకాశ్‌కుమార్, చీఫ్ సైంటిస్ట్ హెచ్వీఎస్ సత్యనారాయణ, జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కేవీ మారుతి, డైరెక్టర్ శైలేంద్ర కుమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్ట్‌లకు ఆదర్శంగా ఉండేలా ఎస్ఎల్‌బీసీ నిర్మాణం పూర్తి చేయాలనీ, ఇదో కేస్‌స్టడీగా ఉండాలనే అకాంక్షను వెలిబుచ్చారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామనీ, అటవీశాఖ, ఇంధన శాఖ ఇరిగేషన్ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి అదేశించారు. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ పనులకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ నెల 15లోగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వెంటనే సంబంధిత విభాగాల అధికారుల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం తీసుకురావాలని నిర్ణయించారు. అటవీ శాఖ అనుమతులపైన ప్రత్యేక దష్టి పెట్టాలనీ, ఎస్ఎల్‌బీసీ పనులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగాలన్నారు. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎలాంటి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వడానికి అవకాశముందన్నారు.



2027 డిసెంబరు 9లోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనీ, అదేరోజు దీన్ని తెలంగాణ ప్రజలకు అంకితం చేయాలని సీఎం గడువు నిర్ణయించారు. దీనికోసం ప్రతి మూడు నెలల ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. సొరంగం పనులను వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ జేపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలనీ, కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకునేది లేదన్నారు. ఇన్లెట్, ఔట్లెట్ రెండు వైపుల నుంచి పనులు చేపట్టాలనీ, అందుకు అవసరమైన యంత్ర పరికరాలతో పాటు నిపుణులు, కార్మికులను రంగంలోకి దింపాలని సూచించారు.

ఎస్ఎల్‌బీసీ పనులకు గ్రీన్‌ఛానల్‌లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగమార్గానికి గాను ఇప్పటికే 35 కిలోమీటర్ల సొరంగం తవ్వడం పూర్తి అయ్యిందని గుర్తుచేశారు. మిగతా తొమ్మిది కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి గాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించబోతున్నట్టు ఈ సందర్భంగా పరీక్షిత్ మోహ్రా వివరించారు. ప్రతి నెలా 178 మీటర్ల సొరంగం తవ్వడం లక్ష్యంగా పెట్టుకుని జనవరి 2028 నాటికి పూర్తి చేయనున్నట్టు తెలిపారు ప్రపంచంలో అత్యాధునిక సాంకేతికతో కూడిన నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) ద్వారా హెలీ-బోర్న్ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనివల్ల సొరంగం తవ్వకాల సమయంలో ముందుగానే ప్రమాదాలను పసిగట్టే వీలుంటుందని వివరించారు.

# ఆడే గజేందర్ కలిసిన బోథ్ మండలంలోని కనుగుట్ట యాదవ సంఘం సభ్యులు

## యాదవ సంఘ భవన నిర్మాణానికి త్వరలో 5 లక్షలు మంజూరు చేస్తా - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామ యాదవ సంఘ సభ్యులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే యాదవ సంఘ భవన నిర్మాణానికి 5 లక్షలు నిధులు మంజూరు చేస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మరియు కనుగుట్ట యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయమివ్వండి



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అందించే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను.. ఆమె కార్యాలయంలో కలిసి విజ్ఞప్తులు అందజేశారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్‌ల రీస్ట్రక్చర్, విద్యా సంస్థలకు కేంద్ర సాయం, ఇతర అంశాలపై చర్చించారు. తెలంగాణ చేపట్టిన కుల గణన సర్వేలో 56.33 శాతం బీసీలు, 17.43 శాతం ఎస్సీ, 10.45 శాతం ఎస్టీలు ఉన్నట్టు తేలిందని వివరించారు. అయితే విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదన్నారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందని వివరించారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు అంచనా వ్యయంగా ఉందన్నారు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేసినట్టు తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 5 నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులుంటారని చెప్పారు.

# ఇదేం రాజకీయం!



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో రాజకీయపార్టీలు దారితప్పుతున్నా యి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా నిలవడంలో ఘోరంగా విఫలమవుతున్నాయి. రాష్ట్రం కేంద్రాన్ని తప్పుపడుతోంది. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో జనం నోట్లో నానుతుందే తప్ప, అదే ప్రజల కోసం రోడ్లెక్కేందుకు వెనుకాడుతోంది. ఎన్నడూ కనీవినీ రీతిలో రాష్ట్రంలో వరదలు ముంచెత్తాయి. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వేచేసి వచ్చారు. అధికారులతో సమీక్షలు చేసి రెండ్రోజుల్లో నష్టంపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్లకు ఎస్డీఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. ఇక్కడి దాకా అంతా సవ్యంగానే కనిపిస్తోంది. కానీ వరద ప్రభావిత ప్రాంతాలైన ఖమ్మం, కామారెడ్డి, సంగారెడ్డి సహా పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ సహా ఏ ఒక్క నాయకుడు ప్రజల కష్టానికి తోడుగా నిలిచిన దాఖలాలు లేవు. జిల్లా ఇంచార్జి మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు ముఖం చాటేశారు. కష్టాల్లో జనంలోకి వెళ్తే ఎక్కడ నిలదీస్తారో అనే భయం వారిని ప్రజాక్షేత్రం నుంచి దూరంగా ఉంచింది.

బీఆర్ఎస్ కుటుంబగోల

ఇక బీఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ అని ప్రభుత్వం ప్రకటించగానే, బీఆర్ఎస్ రెండు ముక్కలైంది. పార్టీ అధినేత కే చంద్రశేఖరరావు కుమార్తె కవితను చివరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, ఆమె హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌లపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేయడం వంటి విషయాలు తెలిసినవే. బీఆర్ఎస్ పార్టీ ఇంటిగోల నుంచి బయటపడలేక, అటు కష్టకాలంలో ప్రజలకు చేరువకాలేక నానా అవస్థలు పడుతోంది. కేవలం 'ఎక్స్'లో ప్రకటనలు, ఖండనలు, వివరణలు, విమర్శలు చేయడానికే పరిమితమైంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును శాసనసభ ఆమోదించి, మళ్లీ గవర్నర్ దగ్గరకు పంపింది. ఆయన దానిపై ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు ఈనెలాఖరులోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే హైకోర్టు ఆదేశాలకు గడవు సమీపిస్తోంది. ఊహించని విధంగా రాష్ట్రంలో వరదలు సంభవించాయి కాబట్టి, దాన్ని సాకుగా చూపి హైకోర్టు నుంచి మరికొన్ని రోజులు గడువు కోరే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. ఓట్లు, సీట్లు వంటివాటితో సంబంధం లేకుండా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీమాత్రంరాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడకు ప్రత్యక్షంగా వెళ్లి ఆందోళనల్లో భాగస్వామి అవుతున్నారు. అనాజ్‌పూర్ భూ పోరాటం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆయన క్షేత్రస్థాయిలోనే పర్యటిస్తున్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు తోడుగా మేం ఉన్నాం అనే భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయపార్టీలుతమ వైఖరి మార్చుకోవాలి. ప్రజాపక్షం వహించాలి. వారి కష్టాల్లో భాగస్వాములు కావాలి. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఇష్టపూర్వకంగా కాకుండా, ఎవరూ లేరు కాబట్టి, తప్పదు కాబట్టి అనే ధోరణిలోనే ప్రజలు ఓట్లు వేయాల్సివస్తుంది. రాజకీయపార్టీల నేతలకు కర్రుకాల్చి వాతపెట్టాల్సి వస్తుందనే చర్చ ప్రజల్లో జరుగుతోంది.

నీళ్లలో జనం గణేష్ నిమజ్జనానికి అమిత్‌షా

గతంలో రాష్ట్రంలో వరదలు ముంచెత్తినప్పుడు రాష్ట్రానికి సాయంఅందిస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంచనాలు వేయించింది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన అంచనాలకు, కేంద్ర ప్రభుత్వ అంచనాలకు భారీ వ్యత్యాసం వచ్చింది. సరే కేంద్ర అంచనాల ప్రకారమైన వరద సాయం చేశారా అంటే అదీ లేదు. రాష్ట్రంలో ఇన్ని రకాల సమస్యలు ఉంటే పట్టించుకోని మోడీ సర్కార్, గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు కేంద్ర హోంమంత్రిఅమిత్‌షాని హైదరాబాద్‌కు వెళ్లాలని ఆదేశించింది. మతవిశ్వాసాలు,రెచ్చగొట్టే ప్రసంగాలు, హిందూ-ముస్లిం వ్యతిరేకత వంటి విషయాలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రజలకష్టాలకు కేంద్రం ఇవ్వట్లేదు. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికపై సమాలోచనలు చేస్తున్న దృష్ట్యా అమిత్‌షా పర్యటన రద్దయింది.

కేంద్రమంత్రులు, బీజేపీ ఎమ్మెల్యేలు ఎక్కడ?

కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కేవీ వెంకటరమణారెడ్డి ప్రజలు కష్టాల్లో ఉంటే పత్తానే లేరు. ఆ పార్టీ స్థానిక నేతలు, కార్యకర్తలు ఎవరూ జనానికి అందుబాటులోకి రాలేదు. కేవలం వరదల్లోనే కాదుయూరియా కొరతఅంటూ రైతులునానాఅగచాట్లు పడుతుంటే ఆవైపు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఇక రాష్ట్రం నుంచి ఎంపీలుగాఎన్నికై, కేంద్ర మంత్రులుగా పదవుల్నిఅనుభవిస్తున్న జీ కిషన్‌రెడ్డి, బండి సంజరు ఈ కష్టకాలంలో ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితి కనిపిస్తోంది.

# అండగా నిలుస్తాం



నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: 'భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల పేదలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వందేండ్లలో రాని వరద వచ్చింది. వరద పరిస్థితులు తలెత్తినప్పుడు సాధారణంగా అంతా సమసిపోయిన తర్వాత నాయకులు వస్తుంటారు.. కానీ వరదలు సంభవించిన వెంటనే మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్‌ను పంపి పరిస్థితిని అంచనా వేయించా. ఏరియల్ సర్వే చేసి ప్రాథమిక అంచనాకు వచ్చి తక్షణ సాయం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశా. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయడంతో ప్రాణనష్టం వాటిల్లకుండా చూడగలిగాం. వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ఎవరూ అధైర్య పడొద్దు అండగా నిలుస్తాం" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. గత నెల 28, 29 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. మొదట లింగంపేట్‌లో కొట్టుకుపోయిన బ్రిడ్జిని, వరదలతో నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న నష్టాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సీఎంకు వివరించారు.అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్ కాలనీని సందర్శించి వరద ముంపునకు గురైన కుటుంబాలను కలిసి వారితో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. వరదలతో స్కూళ్లలో చదువుకునే పిల్లలు వారి పుస్తకాలు కోల్పోయారని.. కలెక్టర్ తన ఫండ్స్ కింద తక్షణసాయంగా నిధులు కేటాయించాలన్నారు. స్థానికంగా దాతల సాయం కూడా తీసుకోవాలని సూచించారు. కామారెడ్డిలో బీడీ పరిశ్రమ, ఫార్మా కంపెనీలకు ప్రసిద్ధని, అలాంటి వారిని గుర్తించి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి ఒక రోజు సమావేశం నిర్వహించి వారి నుంచి సాయం పొందాలని సూచించారు.

కొడంగల్ స్థాయిలో కామారెడ్డి అభివృద్ధి..

కామారెడ్డి నియోజకవర్గాన్ని సైతంకొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయించే బాధ్యత తనదేనని సీఎం స్పష్టంచేశారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడువారికి అండగా ఉండేందుకు తాను ముందుంటానని తెలిపారు. 103 సంవత్సరాల క్రితం రూ.23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని ధృడంగా నిలబడిందని అన్నారు. అధికారులతో సమీక్షించిన తర్వాత వరదసాయం ప్రకటిస్తామని భరోసా కల్పించారు.ఇండ్లు కోల్పోయిన వారికి విపత్తు కింద ప్రత్యేక కోటా ఉంటుందని, ఆ మేరకు ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

అధికారుల సమీక్షలో తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు

పర్యటన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు.సంబంధితశాఖలుఅప్రమత్తంగాఉండినష్టనివారణా చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఉపాధ్యాయ దినోత్సవం అదిలాబాద్ జిల్లాలో ఘనంగా గురుపూజోత్సవం



జ్యోతి ప్రజ్వల చేస్తున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్టిఫికెట్లు అందజేస్తున్న అదిలాబాద్ జిల్లా పాలన అధికారి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులతో జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 5 న నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ గురుపూజోత్సవం, ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖాధికారి, ఖుష్బూ గుప్తా, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనగావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.

అనంతరం సంఘ నాయకులు , పలువురు ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్స్ డే వేడుకలను ఒక రోజు ముందుగానే నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఆన్నారు. ఉపాధ్యాయుల పాత్ర కీలకం అనేది నిజం, ఎందుకంటే ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో, వారి వ్యక్తిగత అభివృద్ధికి, మంచి పౌరులుగా ఎదగడానికి మార్గదర్శకులుగా వ్యవహరిస్తారన్నారు . దేశాభివృద్ధి లోనూ వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, భారతదేశంలో సెప్టెంబర్ 5 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులర్పిస్తూ, ఉపాధ్యాయుల నిస్వార్థ సేవను గుర్తించడానికి జరుపుకుంటారన్నారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యత భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల వ్యక్తిత్వాలను, విలువలను రూపొందించి, వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతారని, ప్రేరణ , మార్గదర్శకత్వం: ఉపాధ్యాయులు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారి కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తారుని ఆన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం నిస్వార్థ కృషిని గుర్తించి, వారిని గౌరవించడమే ఈ టీచర్స్ డే ఉద్దేశమన్నారు టీచర్స్ డే అనేది భారత మాజీ రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజుతో సమానంగా ఉంటుందని, విద్యార్థులు పుట్టినరోజు జరుపుకోవాలని కోరినప్పుడు, విద్యార్థులందరూ తమకు ఒక రోజు కేటాయించి, ఆ రోజును ఉపాధ్యాయుల కోసం జరుపుకోవాలని రాధాకృష్ణన్ సూచించారు. అప్పటి నుంచి సెప్టెంబర్ 5 న టీచర్స్ దేను జరుపుకుంటున్నారని తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే ఉపాధ్యాయులుగా వస్తారని, ఉపాద్యాయ దినోత్సవానికి ఉన్న ప్రాముఖ్యత మరేదానితో పోల్చడానికి లేదన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకే ప్రాధాన్యత అనారు. విద్యా సంస్థల్లో బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు . జిల్లాలో అన్ని మండలాల నుండి ఎన్నికైన ఉత్తమ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులను తీర్చిదిద్దడం లో ప్రధాన పాత్ర పోషించి, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. ఐటిడిఏ పిఓ, ఇంచార్జి %ణజూ% మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని ఆన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. ప్రతి ఉపాద్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి వారిని ముందుకు నడిపించాలని ,ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విశిష్టమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు జ్యోతి ప్రజ్వల చేస్తున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



తానూర్ మండల్ బోసి గ్రామంలో వినాయకుని దర్శించుకున్న నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. అనంతరం తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలోని వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



హారతి తీసుకుంటున్న నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా సెంటర్ లో వినాయకుని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభినందనలు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 4 , మండలం లోని మొగిలి పేట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వర్తిస్తున్న వేముల శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం జరిగింది.తోటి అధ్యాపక బృందం మరియు మిత్రులు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని శాసనసభ్యులు పాయల్ శంకర్ ఫైర్



సాత్నాల మండలంలోని మాంగోర్ల, దేవిజిగూడ కు సంబంధించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆదిలాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ వల్ల గ్రామాలలో సమస్యలతో సతమతమవుతున్నాయన్నారు. గ్రామపంచాయతీలకు నిధులు రాక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ.. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఏవి వచ్చిన భారతీయ జనతా పార్టీని గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్. పోతరాజు రమేష్. సురేష్. రోహిదాస్. తదితరులు ఉన్నారు

## గణేష్ మండపాలను దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పిట్టలవాడ, కెఆర్కే కాలనీ, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, దోబీ కాలనీ, రామ్ నగర్, బట్టి సవర్గం గ్రామాల్లో ప్రతిష్టించిన పలు గణేష్ మండపాలని నేడు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వినాయకుడికి వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో, పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వ విఘ్నులను హరించే ఆ లంబోదరుడి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి, సుఖ సంతోషాలతో, పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనాలు చేసేవేళ ప్రతీ ఒక్కరు భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఊరేగింపు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## తప్పతాగి క్లాసులో నిద్రపోయిన టీచర్..

అమృత్ తెలంగాణ: హైదరాబాద్: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో పాఠశాలకు వచ్చి, తరగతి గదిలోనే నిద్రపోయిన ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వెలుగుచూసింది. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన ఆ టీచర్ను అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు. జిల్లాలోని జైనూర్ మండలం సుకుత్ పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో (ఏహెచ్ఎస్) ఎస్జీటీగా జే. విలాస్ పనిచేస్తున్నారు. అయితే, ఆయన ఇటీవల మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యారు.

# డాక్టర్ సాప పండరి కి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశం పత్రం

ఆయన సేవలు విద్యారంగంలో ఎందరికో వెలుగు నింపిన ఆదర్శనీయుడు... ఎస్. జె .డబ్ల్యూ. హెచ్. ఆర్. సి. నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్:....



మానవత్వం! సమానత్వం! ప్రేమతత్వం!

SOCIAL JUSTICE FOR WORLD HUMAN RIGHTS COUNCIL

మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా

సామాజిక హితం కోరుతూ... అజ్ఞాన తిమిరాలు బాపి విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచే ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం - 2025

ప్రశంసాపత్రం

కుమారి / శ్రీ / శ్రీమతి / డాక్టర్ Dr. SAPA PANDARI

మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా... ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణిస్తూ ముందుకు సాగుతున్నందుకు మిమ్మల్ని అభినందిస్తూ బహూకరిస్తున్న ప్రశంసాపత్రం.

K. Vijay Kumar నేషనల్ చైర్మన్ | Mohan ముఖ్యఅతిథి | Ravibabu ముఖ్యఅతిథి

డాక్టర్ సపా పందర్ కి ఉత్తమ ఉపాధ్యాయుడి ప్రశంస పత్రం అందించిన దృశ్యం



డాక్టర్ సాప పండరిని అభినందిస్తున్న నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ చీఫ్ సెక్రటరీ వై రామ్మోహన్ రావు

హైదరాబాద్ సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ హైదరాబాద్ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా, ప్రవృత్తిలో మానవసేవయే మాధవ సేవగా భావించి, సామాజిక సేవలు చేయడమే కాకుండా దివృత్తిలో ఉపాధ్యాయులుగా డాక్టర్ సాప పండరి గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పాఠశాలలలో, జూనియర్ కమ్ డిగ్రీ కళాశాలలో బోధన్, నిజామాబాద్, ఆర్మూర్, మెట్పల్లి, నందిపేట్, భైంసా, మూడు జిల్లాలలో ఎంతో మంది విద్యార్థులకు చక్కటి విద్యను అందించడంతో, ఎందరో మంది విద్యార్థులు అన్ని ప్రభుత్వ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని, అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం చే గుర్తించబడిన సార్వత్రిక విద్యలో భాగంగా నిరక్షరాస్యులైన వారికి, బడి మధ్యలో మానేసిన వారికి, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ద్వారా ఉన్నత చదువులు మళ్లీ వాళ్ళను చదువుకునేటట్టు చేయడమే కాకుండా, ఆశ వర్కర్లుగా, ఏ.ఎన్.ఎం.లు గా వీ.ఆర్. ఓ లుగా, ఆర్మీలో ఇలా ఎన్నో ఉద్యోగాలు సాధించారని నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ తెలుపుతూ, డాక్టర్ సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంస పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చీఫ్ సెక్రటరీ రామ్మోహన్రావు ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో పర్యటించిన అంబెడ్కర్ వర్సిటీ డైరెక్టర్

ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: డా.బీఆర్ అంబెడ్కర్ యూనివర్సిటీలో సమత సపోర్ట్ స్కీం కింద గిరిజనులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత విద్యను అందించనున్నట్టు అంబేద్కర్ యూనివర్సిటీ స్టూడెంట్ సర్వీస్ డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని సందర్శించారు. అడ్మిషన్ల పెంపుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఇక్కడి సిబ్బందికి సూచించారు. అనంతరం డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ సంగీతతో కలిసి పలు విషయాలను చర్చించి నూతన కోర్సుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రాష్ట్ర స్టూడెంట్ సర్వీస్ డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ%ొ% డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రెగ్యులర్ గా చదవలేని విద్యార్థులకు విద్యను అందిస్తుందని అన్నారు. ఉచిత విద్య గోండ్, కోయ, చెంచు ఇతర గిరిజన వర్గాల విద్యార్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎడ్యూకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్ ద్వారా నాణ్యమైన సేవలను అందించేల వసతుల కల్పనకు కృషి కోసం రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ ద్వారా అందించే పుస్తకాలు పోటీపరీక్షలకు సైతం సన్నద్ధమయ్యేలా ఉపయోగపడుతాయన్నారు. రెగ్యులర్ వారితో పోటీ పడేల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు రాణిస్తున్నారన్నారు.

# డిఎల్పీఓగా మహమ్మద్ సలీం



పత్రాన్ని అందజేస్తున్న డిపిఓ మదన్ మోహన్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 04 ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ సలీంను మెట్పల్లి డివిజనల్ పంచాయతీ అధికారిగా నియమిస్తూ డిపిఓ మదన్ మోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డిపివో కార్యాలయంలో నూతన డిఎల్పివొకు ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి, డివిజన్ పరిధిలోని పాలనాపరమైన ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు.

# వినాయక నిమజ్జనంలో అల్లర్లు చేస్తే కేసులు నమోదు మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్



మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 04 పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ మెట్ పల్లిలో శనివారం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో శోభాయాత్రలలో అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక ఉత్సవ కమిటీలకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లే నిమజ్జనం కూడా క్రమబద్ధంగా, అల్లర్లు లేకుండా చేసుకోవాలని సూచించారు. డీజేలు అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, శోభాయాత్రలతో గొడవలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# బారి గేట్స్ ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి




బారి గేట్స్ ప్రారంభిస్తున్న జీవన్ రెడ్డి

రాయికల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 04 మండలం లోని అల్లిపూర్ గ్రామంలో దారి మళ్లించబడే బారి గేట్స్ ప్రారంభించారు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి దాత అత్తినేని అనసూర్య రాజన్న ను సన్మానించి అభినందించారు వినాయక నిమజ్జన సమయం గ్రామానికి అత్యంత అవసరం అన్నారు బారి గేట్స్ ప్రారంభోత్సవ అనంతరం అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో మంచి నీటి సరఫరా శానిటేషన్ ప్రదానం అధికారులు వాటి పైన దృష్టి పెట్టాలని సూచించారు గ్రామస్తుల వినతి మేరకు అధికారులకు సూచించి అల్లిపూర్ గ్రామంలో ఆదివారం నిత్యావసర మార్కెట్ కొనసాగేలా గ్రామ పంచాయతీ తీర్మానం చేసి అనుమతి ఇవ్వాలని అధికారులకు సూచించారు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు

## బీటీ రోడ్డు, బ్రిడ్జి మంజూరు చేయించండి ..

దుబ్బాక : ఏళ్లుగా తమ రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మండల పరిధిలోని రాజక్కపేట నుంచి మధిర గ్రామమైన ఎల్లాపూర్ (ఎస్సీ కాలనీ ) వరకు నూతన రోడ్డు, బ్రిడ్జిని మంజూరు చేయాలని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్ కోరారు. వర్షాకాలంలో నిత్యవసరాలకు, వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# వరదలకు డ్యామేజ్ అయిన రోడ్లను పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి




పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

రాయికల్ మండలం లోని రాజ్ నగర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరదలకు డ్యామేజ్ అయిన రోడ్లను పరిశీలించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ డ్యామేజ్ అయిన రోడ్లు బ్రిడ్జిల మరమ్మతులు వెంటనే పూర్తి చేయించాలని సూచించారు పని చేయని వారి కాంట్రాక్ట్ క్యాన్సిల్ చేసి వేరే వారితో రాజ్ నగర్ మరియు రాయికల్ మండలం లోని మూటపల్లి , వస్థపూర్ పలు గ్రామాలలో డ్యామేజ్ అయిన రోడ్లను బ్రిడ్జిలను వెనువెంటనే పూర్తి చేయించాలని అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , మాజీ సర్పంచ్ లక్ష్మి , కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్ , మండ రమేష్ , కొయ్యడి మైపాల్ రెడ్డి , జగదీష్ , రాజేశ్వర్ రెడ్డి , శ్రీను , రవి , తదితర , రంజిత్ , రాజేష్ ,లక్ష్మీనారాయణ , స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు...

# మొగిలిపేట ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంప్ నిర్వహణ



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 4,మండలం లోని మొగిలిపేట గ్రామం లోని డాక్టర్ .వర్దిని మేడం నేతృత్వంలో హెల్త్ క్యాంప్ నిర్వహిందం జరిగింది . ఇందులో భాగంగా 62 మందికి చూడడం జరిగింది వారిలో 12 మంది జ్వరాలతో బాద పడుతున్న వారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని mlph రాథోడ్ .శ్రీకర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో hs శకుంతల, anm లు కవిత,ఆశా లు పాల్గొన్నారు .డాక్టర్లు తమ ఇంటి వద్దకే వచ్చి తమకు మందులివ్వడం బాగుందని పలువురు హర్షం వ్యక్తం చేసారు

# నిమజ్జనోత్సవాల్లో అల్లర్లు సృష్టిస్తే కేసులు - మల్లాపూర్ ఎస్సై రాజు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 4, మండలంలోని వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మల్లాపూర్ ఎస్సై రాజు సూచించారు . ఉత్తవాలు భక్తి,శ్రద్ధలతో జరుపు కోవాలని శోభాయాత్ర లో ఒకరినొకరు ఎదురు పడ్డప్పుడు అల్లర్లు సృష్టించినా, ఎక్కువ సమయం వరకు ఎక్కువ శబ్దం డిజె లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన చట్టపరమైన కేసులు తప్పవని ఎస్సై రాజు తెలిపారు

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించిన ఎల్ఐసి అడ్వైజర్ దేశెట్టి జీవన్



జీవనను సర్టిఫికెట్ తో అభినందిస్తున్న మేనేజర్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 4 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం డబ్బ గ్రామానికి చెందిన ఎల్ఐసి అద్వజర్ దేశెట్టి జీవన్, గత జనవరి 20, 2025న ఎల్ఐసి ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 588107 పాలసీలు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించిన సందర్భంగా, ఆరోజు పాలసీలలో పాల్గొన్న ఏజెంట్లకు అందించిన సర్టిఫికెట్ ను మెట్ పల్లి బ్రాంచ్ లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకట రామ శర్మ, రిటైర్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రకాష్ రాజ్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బాల నర్సయ్య చేతుల మీదుగా అందుకున్నారు. పలువురు జీవన్ ను అభినందించారు.

# కోటి 20 లక్షల బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.....

గ్రామీణ రోడ్ల అభివృద్ధి చేయడమే బిజెపి లక్ష్యం బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.....

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం కుస్లి గ్రామం నుండి ప్రేమ్ నగర్ తండా వరకు రూ.1కోటి 20 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి మారుమూల తండాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను, రోడ్లను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించి రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బి జె ఎల్ పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

రాజేందర్, అర్జున్, ప్రవీణ్ పటేల్, మహిపాల్,భూమన్న, గంగాధర్, సుధాకర్, దత్తురాం, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విఆర్ఓ

కశింకోట, సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ , కాశీంకోట మండలంలోని నర్సింగ పల్లి లంచం వీఆర్వో 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడినట్లు ఏసిబి డిఎస్పి బి. వి.యస్. నాగేశ్వరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. నరసింగపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న శ్రీ సూర్య కృష్ణ పృద్వి, నరసింగపల్లి గ్రామానికి చెందిన ఒకరు నుండి రెండు ఎకరాల 10 సెంట్లు భూమికి ముటేషన్ దరఖాస్తు సిఫార్సు చేసి,ప్రాసెస్ చేయడానికి 20 వేలు లంచం తీసుకొనే ప్రక్రియలో నర్సింగపల్లి సచివాలయంలో ఏసీబీ అధికారులకు పట్టుబడినట్లు తెలిపారు. ఆరోపణ అధికారి వద్దనుండి లంచం మొత్తం స్వాధీనం చేసుకొని, రసాయన పరీక్షలో అతని రెండు చేతి వేల్ల పై, ప్లాంట్ లోపల పొరలపై సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ విఆర్ఓ పృద్విని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుకోస్తామని తెలిపారు. ఏసిపి డిఎస్పి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనూ లంచాలు ఇవ్వకుండా ఇటువంటి డిమాండ్లు ఎదురైనప్పుడు



అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు





నషీరాబాద్ లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



కుస్లిలో నిమజ్జన వేడుకలకు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



కుస్లీలో ఘనంగా నిమజ్జన శోభాయాత్ర

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లీ, రాంపూర్ నషీరాబాద్ , గ్రామలలొ ఘనంగా గణేష్ నిమజ్జనాన్ని గ్రామస్తులు భాజా భజంత్రీలతో నృత్యాలతో ఉల్లాస భరితంగా గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించారు నిమజ్జన కార్యక్రమంలో గ్రామ పెద్దల, ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బ్యాంకు మేనేజర్ రాజు బదిలీ



బదిలీపై వెళ్తున్న రాజు సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్లి న్యూస్ సేవలను తెలియజేసిన మల సంఘం నాయకులు మూడు సంవత్సరాల నుంచి సీత గొంది బ్యాంక్ మేనేజర్ గా సేవలందించి ఎన్నో అభినందనలు పొందిన రాజు బదిలీ పై వెళ్లడం జరిగింది. ఇది తెలుసుకున్న లచ్చంపూర్ గ్రామస్తులు గ్రామంలో సన్మానించడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా మాల సంక్షేమ సంఘం మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# పాతూరికి రాష్ట్ర కీర్తి కిరీటం



రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నిత్యానందరావు చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాతూరి మహేందర్ రెడ్డి కీర్తి పురస్కారం అందుకున్నారు.సిరిసిల్ల పట్టణములోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలలో ఆంగ్లం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి1996లో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు.పని చేసిన ప్రతి పాఠశాలలో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సంఖ్యను పెంచారు.

పాఠశాల మౌళిక వసతుల పట్ల శ్రద్ధను చూపి విరాళాలు సేకరించి విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేసి పాఠశాలను తీర్చిదిద్దారు. పాఠశాలకు స్వయంగా ఆర్థిక వనరులను అందించి పిల్లలను ప్రోత్సహించి వారిలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపే ఉద్దేశంతో తన తండ్రి పేరు మీద పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్,సిల్వర్ మెడల్స్ అందించేవారు.విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందించేవారు. బాల సభ,ఇంకుడు గుంతల నిర్మాణం , కిచెన్ గార్డెన్ సేంద్రీయ ఎరువుల తయారీ, పాఠశాల సుందరీకరణ మొదలగు కార్యక్రమాలను పిల్లల చేత చేయించేవారు. తన బోధనా సబ్జెక్ట్ లో ప్రతి సంవత్సరం 100% ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు. వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రత్యేక తరగతులను తీసుకునేవారు.

పాఠశాలలో పిల్లలకు వినూత్న కార్యక్రమాలను పరిచయం చేస్తూ చదవడమే కాకుండా విద్యార్థులలో మానవతా విలువలను మంచి లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతోనిజాయితి దుకాణం ,మానవత్వపు గోడ ,పెన్ బ్యాంకులను పాఠశాలల్లో కొత్తగా ప్రవేశపెట్టి పిల్లలను ప్రోత్సహించేవారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పాఠశాలలో వాటిని ప్రవేశపెట్టి ప్రత్యేక వెబ్సైటు, బల్క ఎస్ ఎం ఎస్ సిస్టం నిర్వహణ మొదలగు కార్యక్రమాలను నిర్వహించేవారు.పాఠశాల కార్యక్రమాల్లో భాగంగా బడిబాట,హరిత హారం ప్రచార రథాలు , వన విజ్ఞానం,డిజిటల్ విద్యా భోధన మొదలగు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అమలు చేసారు.కరోనా సమయంలో ఖాళీగా కూర్చోక ఆన్లైన్ కోర్సులు రాసిరాష్ట్రంలో అత్యదికంగా 1791 ప్రశంశా పత్రాలు అందుకుని రికార్డును సృష్టించారు.

ఉపాధ్యాయుడిగా 29 సంవత్సరాల ఆయన అకుంఠిత దీక్షకు అంకిత భావానికి గుర్తుగాజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్, స్వచ్ఛ విద్యాలయ రాష్ట్ర అవార్డు,టూటర్స్ ప్రైడ్ ఐడియల్ టీచర్ రాష్ట అవార్డ్,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్,అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు,నేషనల్ ఇంటిగ్రేటెడ్ అవార్డ్, రాష్ట్ర గురుబ్రహ్మ అవార్డు, విద్యా బూషణ్ రాష్ట్ర అవార్డు, సేవారత్న రాష్ట్ర స్థాయి అవార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ మెడల్, సావిత్రిబాయి పులే విశిష్ట సేవా పురస్కారం, కరోనా వారియర్ రాష్ట్ర స్థాయి పురస్కారం, గ్లోబల్ టీచర్ అవార్డు, విశ్వగురు ఇంటర్నేషనల్ అవార్డు, ప్రైడ్ ఆఫ్ ఇండియా నంది అవార్డు, ఎక్సుక్లుసివ్ వరల్డ్ రికార్డు అవార్డు, విద్యారత్న జాతీయ పురస్కారం మొదలగు అనేక అవార్డులను ఆయన అందుకున్నారు.

# బోథ్ నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలకు రూ.1324 లక్షలతో 12.10 కిలోమీటర్ల - రోడ్ల నిర్మాణానికి అనుమతి

## - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బోథ్ నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హృదయపూర్వక ధన్యవాదాలు – ఆడే గజేందర్ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి మరో ముందడుగు వేసింది. బోథ్ నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలకు రూ. 1324 లక్షలతో 12.10 కిలోమీటర్ల BT రోడ్ల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతి మంజూరైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ద్వారా బోథ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలోని అనేక గ్రామాలకు రహదారుల అనుసంధానం కలుగుతోంది ఈ రోడ్ల నిర్మాణంతో గిరిజన గ్రామాలకు మెరుగైన వసతి, వైద్య సేవలు, విద్య, రవాణా మరింత చేరువయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు, ఇతర అధికార యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 45 | Boath | Adilabad | Neredigonda | Providing BT Road from NH 44 to Gowliguda(v)of Neredigonda mandal | 0.80 | 110.00 |
| 46 | Boath | Adilabad | Neredigonda | Providing BT Road from NH 44 to Bhurkapally (v) of Neredigonda mandal | 0.70 | 57.00 |
| 47 | Boath | Adilabad | Neredigonda | Providing High level Bridge on R/f Borigavn to Sevadasnagar (V) of Neredigonda mandal including CD works (6V, 8M Span SC) | 0.40 | 335.00 |
| 48 | Boath | Adilabad | Neredigonda | Providing BT Road from NH 44 to Narayanpur(V) | 0.20 | 20.00 |
| 49 | Boath | Adilabad | Tamsi | Providing BT road and CD work with CC on road from Waddadi to Tamsi (V&M) in Adilabad District | 1.00 | 87.00 |
| 50 | Boath | Adilabad | Tamsi | Providing BT road and CD work with CC on road from Tamsi village to Kuchlapur R&B road of Tamsi (M) in Adilabad district | 1.00 | 120.00 |
| 51 | Boath | Adilabad | Tamsi | Providing BT road and CD work with CC on road from Ponnari to Kapparla ZP road of Tamsi (M) in Adilabad district | 3.00 | 150.00 |
| 52 | Boath | Adilabad | Tamsi | Providing BT road and CD work with CC on road from Jamidi to Savargaon X road of Tamsi (M) in Adilabad District | 2.00 | 180.00 |
| 53 | Boath | Adilabad | Tamsi | Providing BT road and CD work with CC on road from Bandalnagapur to Waddadi of Tamsi (M) in Adilabad District | 3.00 | 265.00 |
| | | | | **Boath Total** | **12.10** | **1324.00** |

# గణపతి లడ్డును దక్కించుకున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ మండలం న్యూస్ లడ్డు దక్కడం నా అదృష్టం ఆ వినాయకుడి ఆశీస్సులు , నా వడూర్ గ్రామ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా నాపై ఉండాలి – ఆడే గజేందర్ వడూర్ గ్రామంలోని పెద్ద హనుమాన్ గణేష్ లడ్డు వేలంపాటలో పాల్గొని 25 వేలకు లడ్డు దక్కించుకున్న ఆడే గజేందర్ నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో పెద్ద హనుమాన్ ఆలయం వద్ద గణేష్ లడ్డు వేలంపాటలో పాల్గొని 25 వేలకు లడ్డు దక్కించుకున్న ఆడే గజేందర్ వినాయకుడి ప్రత్యేక పూజలు చేశారు వినాయకుడి నవరాత్రుల పూజలు అందుకొని వేలంపాటలో లడ్డును దక్కించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్న,వినాయకుడి ఆశీస్సులు, నా యొక్క వడూర్ గ్రామ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా నాపై ఉండాలని ఆకాంక్షించారు



ఆడే గజేందర్ సన్మానిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

# పనిలో పదోన్నతికి తగ్గ ప్రతిభను చూపాలి..

మణుగూరు అమృత్ తెలంగాణ: పనిలో పదోన్నతికి తగ్గ ప్రతిభను చూపాలని మణుగూరు సింగరేణి ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాస్ చారి అన్నారు. గురువారం మణుగూరు ఏరియా పీకే ఓ సీ 2 బేస్ వర్క్ షాప్ నందు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తు, తగిన అర్హత గల డి గ్రేడ్ ఈ పి ఆపరేటర్లకు అంతర్గత సి గ్రేడ్ ఈ పి ఆపరేటర్ల పదోన్నతుల భర్తీకి రెండవ రోజు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఏ ఉద్యోగి కైనా పదోన్నతి కర్తవ్య నిర్వహణ బాధ్యతను మరింత పెంచుతుందని, తద్వారా వ్యక్తిగతంగా తను వృత్తిపరంగా సంస్థ పురోగతికి పాటు పడాలని ఏరియా ఎస్ టు జిఎం బి. శ్రీనివాస చారి అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జిఎం బి శ్రీనివాస చారి కమిటీ కన్వీనర్ గా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం మరియు ఇల్లెందు ఏరియాలలో పనిచేస్తున్న రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి దరఖాస్తు చేసుకున్న డి గ్రేడ్ ఆపరేటర్లు ఈనాటిఇంటర్వ్యూలకు హాజరయ్యారని అన్నారు. ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస చారి పర్యవేక్షణలో ఈ రోజు జరిగిన ఈ టెస్ట్ కు 32 మంది హాజరు అయ్యారు. కంపెనీ నిభందనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించబడిన ఈ టెస్ట్ లో అభ్యర్థుల ప్రతిభా పాటవాల ప్రాదిపదికన మెరిట్ లో వచ్చిన అభ్యర్థులకు త్వరలో సి గ్రేడ్ ఈ పి ఆపరేటర్ల పదోన్నతుల సమాచారం అందించడం జరుగుతుందని డిజిఎం ఏర్పనల్ పర్సనల్ మేనేజర్ ఎస్ రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ శ్రీనివాస్ ఏటిఎం పర్సనల్ కార్పొరేట్ రాజేంద్ర ప్రసాద్ డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ పి ఈ పీకే ఓ సి వీరభద్రుడు ఎస్ ఈ సుదర్శన్ రెడ్డి డిప్యూటీ ఎస్ఈ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఈ ఈ లు సతీష్ శ్రావణ్ కుమార్ సింగు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

# నాని 'జెండా పై కపిరాజు' హీరోయిన్ పెళ్లి!



నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. దక్షిణాదిన నాలుగు ప్రధాన భాషల్లో నటించింది పార్వతి నాయర్. నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో పలు చిత్రాలతో పాపులరైన ఈ బ్యూటీ ఇప్పుడు పెళ్లితో జీవితంలో సెటిలవుతోంది. పార్వతి నాయర్, చెన్నైకి చెందిన వ్యాపారవేత్త అశ్రిత్ అశోక్‌ను వివాహం చేసుకోనుంది. వారి బంధాన్ని ఇరు కుటుంబాలు ఆమోదించాయి. నిశ్చితార్థ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. మెహందీ , హల్దీ సహా ప్రీవెడ్డింగ్ వేడుకలు ఫిబ్రవరి 6న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. పార్వతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో నిశ్చితార్థ ఫోటోలను షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఓ కార్యక్రమంలో కలిసాక మాటలు కలిసాయని ఇప్పుడు ప్రేమలో ఉన్నామని పార్వతి వెల్లడించారు. కొన్ని నెలల పాటు ఈ జంట డేటింగ్ సాగింది. చెన్నైలో మలయాళం, తెలుగు సంప్రదాయాలను అనుసరించి తల్లిదండ్రుల ఆమోదంతో వివాహం చేసుకుంటున్నామని, వివాహానంతర వేడుకలు కేరళలో జరుగుతాయని నాయర్ వెల్లడించారు. అయితే పార్వతి నాయర్ వివాహ తేదీని ఇంకా ప్రకటించలేదు. కమల్ హాసన్ -ఉత్తమ విలన్, గౌతమ్ మీనన్ యెన్నై అరిందాల్ (ఎంతవాడు కానీ- అనుష్క), ఎంగిట్ట మోతాతే, నిమిర్ వంటి చిత్రాలలో తన నటనతో మెప్పించింది. దళపతి విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ది గోట్'లో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. 2025 ఫిబ్రవరి 7న విడుదల కానున్న 'అలంబన' చిత్రంలో పార్వతి కీలక పాత్ర పోషించారు. పెళ్లి తర్వాత నటిస్తుందా లేదా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అందాల మీను కవర్ స్టిల్ చూశారా!



'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. టాప్ లిస్ట్ ఇదే! గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షి మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరిపోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బిగ్గెస్ట్ హిట్‌ను దక్కించుకోవడంతో జోరు మీదున్న ఈ అమ్మడికి ముందు ముందు ఇలాంటి స్పెషల్ కవర్ స్టిల్స్ మరిన్ని దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఎంజాయ్ చేస్తోంది. గత నెల రోజులుగా సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంటూనే ఉంది. వెంకటేష్, మీనాక్షి చౌదరితో కలిసి తగ్గకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నా సినిమాలో ఎవరి ప్రాముఖ్యత వారికి ఉంది. అందుకే మీనాక్షికి సైతం ఈ సినిమాతో మంచి గుర్తింపు దక్కింది.

ఆకట్టుకునే అందంతో పాటు అలరించే నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో ముందు ముందు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబుతో లీడ్ పెయిర్ కోసం, ప్రభాస్‌తో నటించడం కోసం వెయిట్ చేస్తున్నట్లుగా ఈ అమ్మడు ఆమధ్య తన మనసులో మాట చెప్పుకొచ్చింది.


# అజిత్ 'పట్టుదల'.. తెలుగు ఓపెనింగ్స్ సంగతేంటి??

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదాముయూర్చి). కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదాముయూర్చి). సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటించగా మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే మూవీ షూటింగ్ కంప్లీట్ అవ్వగా.. పొంగల్ కు విడుదల కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా



రూపొందిన పట్టుదల మూవీ.. ఫిబ్రవరి 6వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు ట్రై చేస్తున్నారు. వరుస పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు.



ఆయేషాఖాన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com